క్లుప్తంగా

వేడుకగా నూకాలమ్మ ఉత్సవ చాటింపు



చదురుపట్టు వద్ద నూకాలమ్మ వారి గరగ

భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీనూకాలమ్మ ఉత్సవ చాటింపు వేడుక బుధవారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. వచ్చే నెల 7 నుంచి 10 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో పది రోజుల ముందుగా అమ్మవారి చాటింపు వేడుక నిర్వహించారు. దీనికి సంబంధించి రాత్రి ఒంటి గంట ప్రాంతంలో అమ్మవారి ఆలయం వద్ద పూజార్లు చౌదరి సత్యరాజు, వెంకటేష్ తంగేడు పూలతో అలంకరించిన అమ్మవారి గరగకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి గరగను భక్తులు పెద్దబజారు, మెయిన్ రోడ్డు, చిన్న బజారు ప్రాంతాల్లో ఊరేగించారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని అమ్మవారి చదురుపట్టు వద్ద గరగను ఉంచారు. ఉత్సవాలు పూర్తయ్యే వరకు గరగను ఇక్కడే వుంచి పూజలు నిర్వహిస్తారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గిడితూరి శ్రీనివాసరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు గుడిలోవ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆనందపురం : మండలంలోని గుడిలోవ విజ్ఞాన్ విహార్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి మల్లకంబ పోటీలకు ఎంపికై నట్టు పాఠశాల యాజమాన్యం తెలిపింది. మార్చి 30, 31, ఏప్రిల్ 1న హర్యానాలో నిర్వహించే జాతీయ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున 8 మంది బాలురు ఆడనున్నారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాల సిబ్బంది గురువారం అభినందించారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

తగరపువలస : భీమిలి బీచ్‌రోడ్డులోని 11 కేవీ గ్రేహౌండ్స్ ఫీడర్‌లో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్ – 3 ఈఈ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ అంతరాయం కారణంగా గొల్లల తిమ్మాపురం, మంగమారిపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

నిర్మాణాలు చేపట్టొద్దని ఫిర్యాదు

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు చిట్టివలస సర్వే నంబర్ 8/2 గెడ్డ వాగులో నిర్మాణాలు చేపట్టవద్దని వానపల్లి సత్తిబాబు, పాసల శివ అనే వ్యక్తులు జెడ్సీ కనక మహాలక్ష్మికి గురువారం ఫిర్యాదు చేశారు. డ్రైనేజీ, రహదారి నిర్మాణ పనులను నిలిపి వేయాలని కోరినట్టు తెలిపారు. దీనిపై స్థానికులు మాట్లాడుతూ అభివృద్ధి పనులు జరుగుతుంటే ఓర్వలేని కొందరు అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. డ్రైనేజీ, రహదారి నిర్మాణం వల్ల పలువురికి ప్రయోజనం కలుగుతుందన్నారు.

నేత్రపర్వంగా తిరువీధి



తిరువీధి నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: సింహగిరిపై జరుగుతున్న సుదర్శన నారసింహ మహా యజ్ఞంలో భాగంగా గురువారం సాయంత్రం అప్పన్నకు సర్వజన మనోరంజని వాహనంపై తిరువీధి విశేషంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవిలను శోభాయమానంగా ముస్తాబు చేసి సర్వజన మనోరంజనిపై వేంజేపజేశారు. సాయంత్రం సింహగిరి మాడ వీధిల్లో నిర్వహించిన తిరువీధి నేత్రపర్వంగా సాగింది. స్వామికి ఘనంగా హారతి సమర్పించారు. సింహగిరి మాడ వీధులు జనసంద్రంగా మారాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల కోలాట ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకులు పెద్ద రాజు, రుత్వికులు, పారాయణదారులు నిర్వహించారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు వారణాసి దినేష్‌రాజ్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే బంగారు భవిష్యత్

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఓటు అడిగే హక్కు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- బీసీలకు వైఎస్సార్ సీపీలో సముచిత స్థానం
- విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి



తర్లువాడలో మాట్లాడుతున్న బొత్స ఝాన్సీలక్ష్మి, చిత్రంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఓటు అడిగే హక్కు ఉందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తర్లువాడ, పాలవలస గ్రామాల్లో వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మితో కలిసి గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు. హారతులిచ్చి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోని దైవ గ్రంథాలుగా భావించి హామీలను తూచ తప్పకుండా అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అందరి భవిష్యత్ బాగుంటుందన్నారు. ఎన్నికలప్పుడు హామీలిచ్చి.. గద్దెనెక్కిన తర్వాత గాలికొదిలేసిన చంద్రబాబు నాయుడుని పొరపాటున గెలిపిస్తే అందరినీ మోసం చేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తారని విమర్శించారు. వెనుకబడిన ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖను పరిపాలనా రాజధానిగా చేయడానికి చర్యలు తీసుకుంటే టీడీపీ నాయకులు అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు. పొరపాటున టీడీపీకి మద్దతిస్తే అమరావతినే రాజధాని చేస్తారని, దీంతో ఉత్తరాంధ్ర వివక్షకు గురై అన్ని అవకాశాలు కోల్పోతామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన అందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఇలాంటి వ్యవస్థ కొనసాగి అందరికీ మేలు జరగాలంటే మరలా వైఎస్సార్‌సీపీనే గెలిపించుకోవాలన్నారు. ఐదేళ్ల కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో భీమిలిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని... మరలా తనను గెలిపిస్తే అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విశాఖ అభివృద్ధికి కృషి చేస్తా

అనంతరం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధించాలన్నా, వలసలు నిరోధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అయితే ముఖ్యంగా భీమిలి ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ మేరకు మత్స్యకారులకు జెట్టీలు, శీఘ్ర రవాణాకు మెట్రో ప్రాజెక్టుల ఏర్పాటుతోపాటు వివిధ రకాల పరిశ్రమలు విశాఖకు తరలిరానున్నాయని చెప్పారు. బీసీలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అమితమైన ప్రేమ అని... అందుకే విశాఖ ఎంపీ సీటు బీసీ మహిళనైన తనకు కేటాయించి గౌరవించారన్నారు. నీతి నిజాయతీ పాలన అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే రాష్ట్ర ప్రజలందరూ ఉన్నారన్నారు. తనను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే విశాఖ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యురాలు రౌతు శ్యామల, సర్పంచ్‌లు బీఆర్‌బీ నాయుడు, నాగోతు అచ్చియ్యమ్మ, నాయకులు బంటుబిల్లి మణిశంకర నాయుడు, పాండ్రంకి శ్రీను, పాండ్రంకి అప్పారావు, నాగోతు శ్రీను, రౌతు వెంకటరావు, మజ్జి రమేష్ నాయుడు, రౌతు శ్రీను, చందక సూరిబాబు, కోరాడ ముసలినాయుడు, కోరాడ అప్పలస్వామి నాయుడు, చెన్నా సత్యం, నాగోతు మహేష్, కోరాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి

నిరంతర సేవకులను ఓటేసి ఆశీర్వదించండి



పీఎం పాలెంలో ప్రచారం చేస్తున్న నాయకులు



ప్రచారంలో వైఎస్సార్‌సీపీ 2వ వార్డు నాయకులు



భరత్‌నగర్‌లో భవన నిర్మాణ కార్మికుడిని ఓటు అడుగుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మధురవాడ: భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నికల్లో గెలిచినప్పటి నుంచి 'గడప గడపకు మన ప్రభుత్వం', 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' తదితర కార్యక్రమాల ద్వారా నిత్యం ప్రజల్లో వుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 7వ వార్డు కళానగర్, భరత్‌నగర్‌లో పార్టీ నాయకులతో కలిసి గురువారం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు అందజేసి 'ఫ్యాన్' గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చేకూరి రజని, పీకేఎం పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పోతిన శేషుబాబు, మగ్గూరి వెంకటరావు, పసుపులేటి గోపీనాథ్, బ్రిక్ శ్రీనివాస్, కుడితి రామారావు, పీవీజీ అప్పారావు, అప్పన్న, పోతిన అచ్చియ్యపాత్రుడు, ఎల్లాజీ, సింహాచలం, పోతిన హరివెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

తగరపువలస : జీవీఎంసీ 2వ వార్డు ఆదర్శనగర్, టీచర్స్ కాలనీలో గురువారం సాయంత్రం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి, వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు బింగి హరికిరణ్‌రెడ్డి, చేనేత విభాగం ప్రధాన కార్యర్శి తెడ్లాపు అప్పలరాజు, మాజీ కౌన్సిలర్ చేట్ల ఎల్లయ్యరెడ్డి, చిల్ల బాబయ్యరెడ్డి, చిప్పాడ వెంకటేష్, శిల్లా వంశీరెడ్డి, కె.వి.రావు, చిల్ల సూర్యనారాయణరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, గోళ్ల ప్రసాద్, శీరపు శ్రీరాములు, ఎరుసు అప్పారావు, మునకాల ఆదినారాయణరెడ్డి, నీలాపు సురేష్‌రెడ్డి, బోర రాజారావు, చేట్ల నరసింగరెడ్డి, చేట్ల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీఎం పాలెం : అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేశారని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ఆ పథకాలు కొనసాగాలంటే లబ్ధిదారులంతా వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గాదె రోశిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జీవీఎంసీ ఆరో వార్డు పరిధి పీఎం పాలెంలోని కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఆరో వార్డు పార్టీ అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, పోతిన సూరిబాబు, పి.రామకృష్ణ, పోతిన యల్లాజీ, సియ్యాద్రి కనకరాజు, నరసింహారావు, గాయత్రినగర్ అప్పారావు, జామి శివకుమార్, అనూష, తదితరులు పాల్గొన్నారు.

'మూల్యాంకన విధుల నుంచి మినహాయించాలి'

విశాఖ విద్య: పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం విధులకు ప్రత్యేక అవసరాలు ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి ఇమండి పైడిరాజు కోరారు. ఈ మేరకు సంఘం నాయకులతో కలిసి గురువారం డీఈవో ఎల్.చంద్రకళకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా మూల్యాంకనం కేంద్రంలో తగిన మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు మూల్యాంకన విధులు కేటాయించవద్దని, ఈ విషయంలో వారి అభ్యర్థనను పరిశీలించాలని కోరారు. దీనిపై డీఈవో సానుకూలంగా స్పందించారని పైడిరాజు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దేముడు బాబు, డిప్యూటీ డీఈవో గౌరీ శంకర్ పాల్గొన్నారు.

రిక్షా కాలనీలో వైద్య శిబిరం

మధురవాడ: జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాది వద్ద గల బక్కన్నపాలెం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం రిక్షా కాలనీలో ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి స్మాల్మన్ రాజు ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు. సాధారణ, గైనిక్, దంత, కంటి వైద్య నిపుణులు రోగులకు సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

రహదారిపై పశువుల తిష్ట

తగరపువలస : సంగివలస అనిల్ నీరుకొండ ఆస్పత్రి, అనిట్స్ ఇంజినీరింగ్ కళాశాల రహదారిని తోపుడు బండ్ల వ్యాపారులు ఆక్రమించి వ్యర్థాలు రోడ్డుపై వేస్తున్నారని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాపోతున్నారు. రహదారిపై వ్యర్థాల కారణంగా నిత్యం పశువులు తిష్ట వేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రోగులు, విద్యార్థులతో రద్దీగా వుండే ఈ రహదారిలో వ్యాపారులను నియంత్రించి పశువులు లేకుండా జీవీఎంసీ శానిటేషన్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది చూడాలని పలువురు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



అడవివరం ఎస్సీ కాలనీలో ఫ్యాన్ గుర్తు చూపిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

సింహాచలం : రాష్ట్రంలో గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ప్రజా సంక్షేమ పాలన కొనసాగాలంటే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనతోపాటు విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జీవీఎంసీ 98వ వార్డు పరిధి పాత అడవివరంలోని ఎస్సీ కాలనీ నుంచి గురువారం ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎస్సీ కాలనీ, అడవివరం ప్రధాన రహదారి, గాంధీనగర్, తోటవీధి, కాపువీధి, రామాలయం వీధి, మధ్య వీధి, పోస్టాఫీసు వీధి, బ్రాహ్మణ వీధి, రాజవీధి, మార్కెట్ ఏరియాలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో వైఎస్సార్ సీపీ తరఫున రెండోసారి భీమిలి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారన్నారు. ప్రజలంతా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కులమతాలు, ప్రాంతాలు, పార్టీలు, వర్గాలు చూడకుండా అర్హులందరికీ గత ఐదేళ్లలో సంక్షేమ పథకాలు అందించామన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి దేశంలో జగన్‌మోహన్‌రెడ్డే నన్నారు. లంచాలకు తావులేకుండా పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు.

సీఎం జగన్‌ను బలపరచండి

గతంలో ఏదైనా సమస్య వుంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని... ప్రస్తుతం సమీపంలోని సచివాలయానికి వెళ్తే పరిష్కరిస్తున్నారన్నారు. విశాఖను రాజధాని చేయడానికి సీఎం జగన్ సిద్ధమయ్యారన్నారు. ఎన్నికల తర్వాత మరోసారి ముఖ్యమంత్రిగా విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. విశాఖ రాజధాని కావాలనుకునే వారంతా పార్టీలకు అతీతంగా సీఎం జగన్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. సింహాచలం దేవస్థానం భూ సమస్య కోర్టు పరిధిలో ఉందని, త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. పంచగ్రామాల్లో ఇళ్ల మరమ్మతులకు అధికారికంగా అనుమతులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అడవివరం బీఆర్‌టీఎస్ బాధితులకు ఇళ్ల పట్టాలు, నష్ట పరిహారం, టీడీఆర్‌లు ఇచ్చామన్నారు. 529వ నంబరు సచివాలయం పరిధిలో ఐదేళ్లలో రూ.11 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ బస్సు యాత్రకు జనం నీరాజనం పలుకుతున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, వార్డు ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, అడవివరం కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, నాయకులు పీతల అప్పలరాజు, కర్రి సత్తిబాబు, లంక సత్తిబాబు, కె.సింహాద్రి, వరదా నర్సింహమూర్తి, లోగిశ మాధవరావు, లండ భాస్కర్, లండ వెంకటరమణ, ఆదిరెడ్డి, బొట్టా శ్రీను, లండ శ్రీను, ఎస్.అప్పారావు, పాలూరి సూరిబాబు, మజ్జి ధర్మా, ఆర్.వర్మ, మజ్జి అప్పలరమణ, ఎస్సీ కాలనీ నాయకులు వంగలపూడి అప్పారావు, ఎం.శివ, ఎస్.శివ, పండు, వంగలపూడి వివేక్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు

విశాఖ సిటీ: ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పరిశీలన, పర్యవేక్షణ కోసం ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు, నాలుగు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) బృందాలను నియమించారు. ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులపై ఎంసీసీ బృందాలు విచారణ చేపట్టి నివేదికను సమర్పించనున్నాయి. ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను సిద్ధం చేశారు.

భీమిలి నియోజకవర్గం

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు

	అధికారి	హోదా	ఫోన్ నంబర్
టీమ్–1	డాక్టర్ ఎ.జానకి	భీమిలి ఎంపీడీవో	98499 00150
	ఎ.అప్పలరాజు	హెచ్‌సీ	9701306719
టీమ్–2	ఎస్.అప్పలనాయుడు	ఆనందపురం ఎంపీడీవో	8639365772
	ఆర్.వి.సత్యనారాయణ	ఏఎస్ఐ	8008714640
టీమ్–3	బి.శైలజ	పద్మనాభం ఎంపీడీవో	9000013917
	జి.వి.ఎన్.శర్మ	ఏఎస్ఐ	9949563727
టీమ్–4	స్వాతి	భీమిలి హార్టీకల్చర్ ఆఫీసర్	6281426610
	శ్యాంప్రసాద్	ఏఎస్ఐ	8919617105

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు

	అధికారి	ర్యాంక్	ఫోన్ నంబర్
టీమ్–1	ఎం.నరసింహమూర్తి	భీమిలి ఎంపీడీవో సూపరింటెండెంట్	9966214616
	బి.వి.రమణ	హెచ్‌సీ	9492333175
టీమ్–2	వి.వి.రత్నం	ఆనందపురం ఎంపీడీవో సూపరింటెండెంట్	9492340629
	ఎస్.శ్రీనివాసరావు	హెచ్‌సీ	7799826836
టీమ్–3	ఎస్.శ్రీనివాస్‌కుమార్	పద్మనాభం ఏఈవో	6281738597
	జె.ఎం.ఎం.రెడ్డి	హెచ్‌సీ	7799345010
టీమ్–4	ఎస్.వరప్రసాదరావు	పీఎంపాలెం జోన్–2 టీపీవో	9912349442
	ఎం.దుర్గారావు	హెచ్‌సీ	8919617105

ఘనంగా ధ్వజస్తంభ పునఃప్రతిష్ట



పూజలు చేస్తున్న అర్చకులు

భీమునిపట్నం : భీమిలిలోని శ్రీభమరాంబ చోడేశ్వరస్వామి, బాలత్రిపుర సుందరి సమేత చంద్రశేఖర స్వామి ఆలయాల ధ్వజస్తంభాల పునఃప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఎంతో పురాతనమైన ఈ ఆలయాల ధ్వజస్తంభాలు పాడైపోయి పడిపోయే స్థితికి చేరుకున్నాయి. దీనిపై స్పందించిన గుగ్గిళ్ల గురునాథగుప్త, యరబాల తాతారావు కొత్తవి ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు రెండు ధ్వజస్తంభాల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించారు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు, మూల మంత్ర హోమాలు, నీరాజన మంత్ర పుష్పం, వాస్తు హోమం, గోపూజ, లక్ష కుంకుమ పూజ, శాంతి కల్యాణం జరిపించనున్నారు. ఆఖరి రోజున భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామి, కాలభైరవ స్వాముల విగ్రహాలు కూడా ప్రతిష్ఠించనున్నారు. బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో 20 మంది పండితులు పూజలు నిర్వహిస్తున్నారు.

ఎన్నికల ప్రచారం నేడు

తగరపువలస : భీమిలి మండలం రేఖవానిపాలెం, మూలకుద్దు పంచాయతీల్లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం చేయనున్నారు. మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను కోరారు.

అడవివరంలో పోలీసుల విస్తృత తనిఖీలు

సింహాచలం : అడవివరం జంక్షన్‌లో గురువారం సెబ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా మద్యం, నగదు తరలింపు, గంజాయి, డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు ఈ తనిఖీలు నిర్వహించారు. వాహనాలు ఆపి డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. సెబ్ జేడీ ఆదేశాల మేరకు సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సుబ్బారావు తనిఖీలు నిర్వహించారు. మద్యం, నగదు, గంజాయి అక్రమ రవాణాపై ఎవరైనా సమాచారమిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని సుబ్బారావు తెలిపారు. పెందుర్తి సీఐ సరోజాదేవి, రాజుల నాయుడు, ఎస్ఐలు మహేష్, వేణు పాల్గొన్నారు.